## మండలంలో వికసిత్ భారత సంకల్ప్ యాత్ర

**కంది, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కంది, భానూర్ గ్రామాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆరుట్ల, కర్తనూర్ గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేకకార్యదర్శి కమల్‌వర్ధన్‌రావు హాజరై కేంద్ర ప్రభుత్వ పథకాల తీరును పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోని టిబి, షుగర్, బిపి వ్యాధుల నమోదు, చికిత్స గురించి వైద్యులను అడిగితెలుసుకున్నారు. ఆయుష్మాన్ కార్డులను రిజిస్ట్రేషన్ చేయించుకుని 5 లక్షల ఆరోగ్య బీమాను ప్రతి కుటుంబం పొందాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉప్పు, చక్కర వినియోగాలను తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్షయ వ్యాధి నియంత్రణ సంయుక్త సంచాలకులు డాక్టర్ రాజేశం, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డాక్టర్ గాయత్రి దేవి, జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ కే రాజేశ్వరి, జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఇబ్రహీం, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నాగ నిర్మల, ప్రోగ్రాం అధికారి డాక్టర్ మనోహర్‌రెడ్డి, హెల్త్ ఎడ్యూకేటర్ శ్రీరామ్ సుధాకర్, వైద్యాధికారులు, సిబ్బంది, అంగన్‌వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామాల సర్పంచ్‌ల పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## తిరుమల వెంకటేస్వరస్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నేత

**కౌడిపల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** హిందువులు ఎంతో పవిత్రంగా భావించే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని కౌడిపల్లి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చంద్రం కృష్ణాగౌడ్ తిరుమల తిరుపతి దేవస్థానం లో వైకుంఠ ఏకాదశి దరన్శనం చేసుకున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌడిపల్లి మండల రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రత్యేకంగా ప్రార్థిస్తు పూజలు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారంటి పథకాలను వంద రోజుల్లో తెలంగాణా వ్యాప్తంగా అమలు చేసి రాష్ట్రాన్ని బంగారు తెలంగాణాగా చేయడమే ధ్యేయంగా సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాలిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధి పేరిట లక్షల అప్పులుచేసి కుటుంబాలకే కమీషన్‌ల రూపంలో దండుకున్నారని ఆయన అన్నారు. నిజం నిప్పులాంటిదని అది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రుజువు చేయడం జరుగుతుందని ఆయనదీమా వ్యక్తం చేశారు. ముక్కోటి ఏకాదశి దర్శనంలో ఈయనతో పాటు చిన్ననాటి స్నేహితులు జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్‌గుప్త, కుర్మ లక్ష్మణ్, తన సోదరుడు చంద్రం గణేశ్‌గౌడ్ పాల్గొన్నారు.



మనూర్‌లో పొగమంచు కురుస్తున్న దృశ్యం

## కురుస్తున్న పొగమంచు-పరేషాన్‌లో ప్రజలు

**మనూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు ఉదయం 9 గంటల వరకు పొగమంచు కమ్మేయడంతో ప్రజలు పరేషాన్ అవుతున్నారు. వ్యాపారులు, రైతులు, మహిళలు తెల్లవారుజామున లేచేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. చలి కాలం కావడంతో తెల్లవారుజాము లేచి కల్లాపి చల్లుకునేందుకు, వ్యాపారాలకు, వ్యవసాయ పొలాలకు వెళ్లే వారికి భోజనాలు సిద్ధం చేసుకోవాల్సి ఉండగా చలికి వణుకు లేవలేకపోగా, రైతులు వ్యవసాయ పొలాల వైపు వెళ్లేందుకు జంకుతున్నారు. వాహన చోదకులు ఎదురుగా ఏ వాహనం వస్తుందో గుర్తించక ప్రయాణానికి పాట్లు పాడాల్సి వస్తోంది. ఉదయం 10 తరవాత గాని ప్రజలు తమ ఇండ్ల బయటకు రాలేకపోతుండంతో గ్రామాలు ఉదయం నిర్మానుష్యంగా కానవస్తున్నాయి.

**చౌటకూరు మండలంలో...**



జాతీయ రహదారిపై పొగమంచు కమ్మేసిన దృశ్యం

**చౌటకూరు, డిసెంబరు 24, ప్రభాతార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు ఉదయం పొగమంచుతో కమ్ముకుపోయాయి. చలి ఒక వైపు, పొగమంచు మరో వైపు ఉండటంతో ప్రజలు తమ ఇండ్ల నుంచి బయటలకు వచ్చేందుకు సహసించడం లేదు. మండల పరిధిలోని జాతీయ రహదారి 161 పొగమంచుతో కమ్ముకుపోవడంతో వాహనదారులు వాహనాలను తోలేందుకు పాట్లు పాడాల్సి వస్తుంది. ఎదురుగా ఏ వాహనాలు వస్తున్నాయో కానరాకపోవడంతో వాహనాలకు లైట్లు వేసుకుని తోలుతున్నారు. ఇండ్ల నుంచి ప్రజలు ఉదయం 9 గంటల వరకు బయటకు వచ్చేందుకు భయపడుతుండటంతో గ్రామాల్లోని వీధులు నిర్మానుశ్యంగా కానవస్తున్నాయి.

**పుల్కల్ మండలంలో...**



పుల్కల్‌లో కమ్మేసిన పొగమంచు

**పుల్కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఒకవైపు చలి, మరోవైపు పొగమంచు కమ్మేస్తుండటంతో ఉదయం గ్రామాల్లోని వీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. పనులపై బయటకు వెళ్లాల్సి ఉన్నా గజగజ వణికిస్తున్న చలికి భయపడి కొందరు, రోడ్డుపైకి వాహనాలతో వచ్చినా పొగమంచుతో రోడ్డు కానరాకుండా ఉండటంతో ఎక్కడ ప్రమాదం చోటు చేసుకుంటుందో అని పనులను వాయిదా వేసుకుని ఇండ్లకే పరిమితం అవుతున్నారు. ఉదయం 9 దాటితే కాని కమ్ముకున్న పొగమంచు తొలిగిపోవడం లేదు. ఉదయం 9 గంటల వరకు గ్రామాల్లోని వీధులు, రోడ్డు మనుషులు లేక నిర్మానుశ్యంగా కానవస్తున్నాయి.

**ఝరాసంగం మండలంలో...**



పొగమంచుతో కమ్ముకున్న ఝరాసంగం

**ఝరాసంగం, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలు ఆదివాంర పొగమంచుతో కమ్ముకున్నాయి. ఉదయం 9 గంటల వరకు చలి తీవ్రత తగ్గకపోవడం, స్వెటర్లు, టోపీలు, మఫ్లర్‌లు వేసుకుని బయటకు వెళదామన్నా ఆరు బయట పొగ మంచుతో దారులు కానరాకుండా ఉండటంతో ప్రజలు తమ ఇంటి గడపల బయటకు రాలేకపోయారు. ఉదయం 9 గంటల వరకు ఆయా గ్రామాలు కర్ఫ్యూను తలపించాయి. రోడ్డపై వాహనాలకు లైట్లు వేసుకుని నిదానంగా వాహన చోదకులు ప్రయాణించాల్సిన అవసరం ఏర్పడిందని చెప్పవచ్చు. ప్రజలు చలితో పాటు ఎక్కడ రోగాల బారిన బారిన పడతామేమో అన్న భయంతో సూర్యుడు కానవచ్చే వరకు తమ ఇండ్ల బయటకు ప్రజలు రాలేకపోయారు.

### ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రజలకు, క్రైస్తవులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదివారం క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమా భావాన్ని సేవాతత్పరతను, క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. పర్వదినం క్రిస్టియన్ సోదరుల అందరికీ శుభం చేకూరాని ఏసు ప్రభును ప్రార్థంచారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఏసు క్రీస్తు దీవెనతలు ప్రతి ఒక 2రికీ లభించాలని అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

## క్రిస్మస్ వేడుకలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**కమాండ్ కంట్రోల్ సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ఏర్పాటు**
**జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**



భద్రత కోసం వచ్చిన పోలీసులు

**మెదక్ అర్బన్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలో గల ప్రపంచ ప్రసిద్ధ సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ అన్నారు. జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ మాట్లాడుతూ మెదక్ చర్చిని చూసేందుకు, ఇక్కడ ప్రార్థనలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సందర్శించడం జరుగుతుందని, మూడురోజులపాటు జరిగే ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 4 సెక్టార్‌లను ఏర్పాటు చేసి నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లా సిబ్బందిలో ముగ్గురు డీఎస్పీలు, 14 మంది సీఐ/ఆర్‌లు, 56 మంది ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు, 83 మంది ఏఎస్ఐ/హెడ్ కానిస్టేబుళ్లు, 175 మంది కానిస్టేబుళ్లు, 75 మంది మహిళా సిబ్బంది, 129 మంది హోంగార్డులు, 8 ఆక్సెక్ కంట్రోల్ టీమ్‌లు, 4 డే బైనాకులర్ టీమ్‌లు, 2 రోప్ పార్టీలు, స్పెషల్ పార్టీలు, క్రైమ్ టీమ్, షీటీమ్స్, ఏఆర్ సిబ్బంది కలిపి మొత్తం దాదాపు 535 మందితో పటిష్టమైన బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాతర బందోబస్తును కమాండ్ కంట్రోల్ సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశామన్నారు. భక్తులు పార్కింగ్ కోసం కేటాయించి స్థలాల్లోనే తమ వాహనాలను నిలుపుకోవాలని తెలిపారు. అనుమానితంగా ఉండే వస్తువులు, వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో కనిపిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌లో తెలపాలని అన్నారు. భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, ఏఆర్ డీఎస్పీ రంగనాయక్, మెదక్, తూప్రాన్ సబ్ డివిజన్ల సీఐలు, ఎస్ఐలు, మెదక్ జిల్లా ఏఆర్ సిబ్బంది, నిజామాబాద్, కామారెడినడ, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల సిబ్బంది ఉన్నారు.

## సెంట్రల్ చర్చిలో మాజీ మంత్రి ప్రార్థనలు



సెంట్రల్ చర్చిలో క్రిస్మిస్ కేక్‌ను సతీమాణితో కలిసి కట్ చేస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

**జహీరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** క్రిస్మస్‌పండగను పురష్కరించుకుని పట్టణ శివారులోని అల్లీపూర్ సెంట్రల్ చర్చిలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ సతీమణి ప్రమీలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి దంపతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మిస్ కేక్‌ను కట్ చేసి అందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ దంపతులను కాంగ్రెస్ నాయకులు అనంత నవీన్‌కుమార్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిఎస్ జాన్ వెస్లీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కండెం నర్సింలు, న్యాల్‌కల్, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మక్సుద్ నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, హుగ్గెల్లి రాములు యాదవ్, ఖాజామియా, బీమయ్య, శామ్యూల్, అర్షద్ పటేల్, కాంగ్రెస్ క్రిస్టియన్ నాయకులు సలోమోన్, సంపత్, ఏసురత్నం, ప్రమోద్ కుమార్, యువరాజ్, సూర్య, అలెగ్జాండర్, స్వామి దాస్, దేవదాస్, శ్రావణ్ స్వరాజ్, సునీల్, బన్ను, సన్నీ, జనార్దన్, చింటూ, యోహాన్, ఆశీర్వాదం, లడ్డు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**క్రైస్తవులకు మాజీ మంత్రి క్రిస్మస్ శుభాకాంక్షలు...**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని క్రైస్తవులకు మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దర్మాన్ని ఆదరించే వారికి ధైర్యం మెండుగా ఉంటుందనడానికి ఏసు క్రీస్తు జీవతమే నిదర్శనమని పేర్కొన్నారు. ప్రేమ, త్యాగం మానవాళికి అవసరమని గుర్తు చేశారు.



తిరుమల తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సునీతారెడ్డి కుటుంబసభ్యులు సంతోష్‌రెడ్డి తదితరులు

## తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** వైకుంఠ ఏకాదశీ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశీ రోజున శ్రీమన్నారాయణుడిని ఉత్తర ద్వారం ద్వార దర్శించుకున్నట్లైతే సకల శుభాలు కలుగుతాయని పండితులు చెబుతారు. ఈమేరకు ఎమ్మెల్యే సునీతారెడ్డి కుటుంబసభ్యులతో వైకుంఠ ఏకాదశీరోజున ఉత్తర ద్వారం ద్వార స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నవారిలో ఎమ్మెల్యే సునీతారెడ్డితో పాటు బిఆర్ఎస్ యువ నాయకులు సంతోష్‌రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

## ఐటిఐల రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక

**కొండపాక, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** తెలంగాణ ఐటిఐల డిఎల్‌టిసిల నూతన రాష్ట్ర కార్యవర్గన్ని కుకునూరుపల్లి ఐటిఐ కళాశాలలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవస్థాపక అధ్యక్షుడు రామ్‌మెహన్‌రావు ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ధరణికోట వెంకట రమణ, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.చందర్, ప్రధాన కార్యదరి ్గగా బుసిగొండ ఓంకార్‌లతో పాటు మరో 21 మందితో పూర్తి కార్యవర్గన్ని ఎన్నుకొవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యవర్గం మూడు సంవత్సరాల పాటు కొనసాగుతుందని వివరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకట రమణ మాట్లాడుతూ త్వరలోనే జిల్లా కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మా పై నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకున్నందుకు సంఘం పటిష్టతకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కుకునూరుపల్లి ఐటిఐ సిబ్బంది, వివిధ జిల్లాల నుండి వచ్చిన సభ్యులు పాల్గొన్నారు.



ఐటిఐల రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నుకున్న దృశ్యం

## దత్తగిరి ఆశ్రమంలో హోమాలకు అంకురార్పణ

**-హోమాలు ప్రారంభించిన పీఠాధిపతులు**
**-హోమాల్లో పాల్గొన్న 108 మంది దంపతులు**



దత్తగిరి ఆశ్రమంలో చండీ హోమాల్లో పాల్గొన్న భక్తులు

**ఝరాసంగం, డిసెంబరు 24, ప్రభాతవార్త:** దత్త జయంతి మహోత్సవాలను పురష్కరించుకుని మండలంలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో దత్త, చండీ యాగాలకు ఆశ్రమ పీఠాధిపతులు అంకురార్పణ చేశారు. ఆశ్రమంలో ఏర్పాటు చేసిన 21 హోమ గుండాల వద్ద ఆయా ప్రాంతాలకు చెందిన 108 మంది దంపతులు పాల్గొని అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా హోమాలు నిర్వహించారు. ఆశ్రమ పీఠాధిపతులు వైర్యాగ శిఖామణి, 108 అవదూతగిరి మహారాజ్ (అప్పగారు), డాక్టర్ సిద్దేశ్వర స్వామి ఆధ్వర్యంలో 21 హోమ గుండములలో శ్రీ దత్తాత్రేయ యజ్ఞం, 5 యజ్ఞములలో త్యాయాహ్నిక శ్రీచండీ హోమాలను వైదిక మంత్రాలతో శాస్త్రోక్తంగా వైభవంగా ఆరంభం అయ్యాయి. గురు పూజతో ప్రారంభమై గణపతిపూజ, పుణ్యాహవచనం, రుత్విక్ మరణం, మంటపారాధన, ఆవాహిత దేవపూజ, శ్రీ యంత్ర పూజ, శ్రీచండీ పారాయణం, మహా మంగళహారతి యోగినీబలి కార్యక్రమాలు భక్తి ప్రపత్తుల నడుమ కొనసాగాయి. శ్రీదత్త, శ్రీచండీహోమాలకు హైదరాబాద్‌కు చెందిన పరమేశ్వర శాస్త్రి, కుప్పానగర్‌కు చెందిన శివశంకర్ స్వామి, చిన్నశంకరంపేటకు చెందిన శివశక్తి సారధ్యం వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. 3 రోజుల పాటు ఆశ్రమంలో హోమాలు కొనసాగుతాయని ఆశ్రమ పీఠాధిపతి 108 వైర్యాగ్య శిఖామణి అవదూత గిరి మహారాజ్ (అప్పగారు) పేర్కొన్నారు.



కరపత్రాన్ని అవిష్కరిస్తున్న దృశ్యం

## చీకటి చట్టాలను తెస్తున్న బిజెపి ప్రభుత్వం

**డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**మిరుదొడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య హక్కులను కాలరాసి చీకటి చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకవస్తూ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందని దళిత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. అదివారం మిరుదొడ్డిలో అయన మాట్లాడుతూ వంద మందికి పైగా పార్లమెంటు సభ్యులను సభ నుంచి సస్పెండ్ చేసి క్రిమినల్ లాను మార్చడం సిగ్గుచేటన్నారు. ఇండియన్ పినల్ కోడ్ భారత సాక్ష్యాధారా చట్టం, సీఅర్‌పీ చట్టాలను మార్చి చీకటి చట్టంగా క్రిమినల్ చట్టం తీసుకరావడం తగదన్నారు. మనుషులందరూ సమానమనే సార్వజనీన హక్కులను కల్పించిన భారత రాజ్యాంగాన్ని అడుగడుగున బిజెపి ఉల్లంఘిస్తూ దేశాన్ని బానిస సమాజం వైపు నడిపిస్తూ ప్రజలలో విద్వేషాలను నింపుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలన్నారు. 1925 డిసెంబర్ 25న మను అధర్మ శాస్త్రాన్ని డాక్టర్ బి.అర్.అంబేద్కర్ తగులబెట్టిన వారసత్వాన్ని కొనసాగిస్తూ మరో సారి మను అధర్మ శాస్త్రాన్ని దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన అరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. అంబేద్కర్ భరోసా అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దార మల్లయ్య, నక్క రాజయ్య, స్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 25న క్రీడాకారుల ఎంపిక

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాల మేరకు మెదక్ ఉమ్మడి జిల్లా మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట పాఠశాల క్రీడా సమాఖ్య అధ్వర్యంలో మల్లాఖాంబ్ క్రీడా ఎంపికలు ఈనెల 25న సిద్దిపేట జిల్లా సిద్దిపేట రూరల్ మండ లం రాఘపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంట లకు ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్‌జీఎఫ్ కార్య దర్శి పన్యాల రామేశ్వర్‌రెడ్డి అదివారం తెలిపారు. అండర్-14, అండర్- 17 విభాగాలలో బాలుర, బాలికలకు ఎంపిక నిర్వహించడం జరుగుతుందన్నారు. అసక్తిగల విద్యార్థులు ఒరిజనల్ బోనోఫైడ్‌తో హాజరు కావలన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చిన వారికి భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు కె.వెంకటరెడ్డి పిఈటి రాఘవపూర్ సెల్ 9704061543 సంప్రదించాలన్నారు.

## తాగునీటి బోరును ప్రారంభించిన మాజీ మంత్రి

**జహీరాబాద్ (కోహీర్), డిసెంబరు 24, ప్రభాతవార్త:**



మాచిరెడ్డిపల్లిలో తాగునీటి బోరును ప్రారంభిస్తున్న చంద్రశేఖర్

నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని మాచిరెడ్డిపల్లిలోని మల్లికార్జున స్వామి ఆలయ ఆవరణలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షద్ అలీ ఏర్పాటు చేసిన తాగునీటి బోరును మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెష్ పార్టీ ఇంచార్జి డాక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ ప్రజల అవసరాల నిమిత్తం సేవా బావంతో బోరును ఏర్పాట్లు చేయడం పట్ల కాంగ్రెస్ నేత హర్షద్ అలీని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి రామలింగారెడ్డి, నియోజకవర్గ పార్టీ కన్వనర్ నరేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు..

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

**న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొన్న సంఘటనలో ఇద్దరు గిరిజనులకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం రాత్రి పోలీసు ఠాణా పరిధిలోని ముంగి గంగ్వార్ రోడ్డులో జరిగింది. ఎస్ఐ రామునాయుడు కథనం ప్రకారం... మండలంలోని న్యాల్‌కల్ తండాకు చెందిన నవీన్ బానోత్ (26), రాథోడ్ నర్సింగ్‌లు ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో ఎదురుగా అతివేగంగా, అజాగ్రత్తగా వస్తున్న కారు (కెఎ 39యం 3559) ఢీకొనడంతో నవీన్ బానోత్, రాథోడ్ నర్సింగ్‌లకు బలమైన గాయాలయ్యాయన్నారు. నవీన్ భార్య బానోత్ విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎసై రామనాయుడు పేర్కొన్నారు.

### బాధితుడికి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను అప్పగించిన పోలీసులు

**హుస్నాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కూచన పల్లి గ్రామానికి చెందిన నిమ్మకంటి దీపక్‌తో పాటు హన్మకొండ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన కవితలు వారి సెల్‌ఫోన్‌లను కొన్ని రోజుల క్రితం పోగొట్టుకుని హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు వెంటనే ఐఎంఈఐ నెంబర్‌ను జోడించి ఫోన్‌ను బ్లాక్ చేశారు. ఫోన్ పోగొట్టుకున్న బాధితులు అందించిన వివరాలతో పోలీసులు విచారణ చేసి ఆదివారం పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను గుర్తించి స్వాధీనం చేసుకుని వారికి అందజేసినట్లు ఎఎస్ఐ మల్లేశం తెలిపారు. బాదితులకి సెల్‌ఫోన్‌లు అందించిన వారిలో హెడ్ కానిస్టేబుల్ భూమయ్య, కానిస్టేబుల్ నంగునూరి నరేష్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.




బాధితునికి సెల్‌ఫోన్ అప్పగిస్తున్న పోలీసులు



కొమురవెల్లి మల్లన్నకు బంగారు కోరమీసాన్ని అందిస్తున్న దృశ్యం

## మల్లన్నకు బంగారు కోర మీసం అందజేత

**కొమురవెల్లి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామికి కానుకగా లక్ష ఇరవై తొమ్మిది వేల విలువగల బంగారు కోర మీసాన్ని కరీంనగర్‌కు చెందిన సుచిత్ర శ్రీ పెద్ది అమర్‌నాథ్ దంపతులు అదివారం స్వామి వారికి సమర్పించారు. కార్యక్రమంలో అలయ ఏఈవో అంజయ్య, ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, సూపరింటెండెంట్ నీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు



అర్జునుడికి గీతాబోధ చేస్తున్న శ్రీకృష్ణ భగవానుడు

**రామాయంపేట, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** రామాయంపేట సబ్ డివిజన్ కేంద్రంలో గీతా జయంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు నగర సంకీర్తన గావించారు. అనంతరం భక్తులు 18 అధ్యాయముల పారాయణం చేశారు. బల్ల రాజయ్య ప్రవచనాల అనంతరం భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రామాయంపేటలో ప్రతి సంవత్సరం గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈసారి కూడా వివిధ కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో తోడుపునూరి చంద్ర మౌళి, బల్ల రాజయ్య, కూర అంజయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలను ఆదుకున్న విద్యార్థులు



అనాధ చిన్నారులతో గడుపుతున్న సీఎంఆర్ క్యాంపస్ విద్యార్థులు

**శివ్వంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మగ్దూం పూర్ గ్రామ పరిధిలోగల బేతని సంరక్షణ అనాధపిల్లల ఆశ్రమాన్ని హైదరాబాద్ నగర శివారులోని కండ్లకొయ్యలోగల సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌కు చెందిన ఈసీఈ విద్యార్థులు ఆదివారం సందర్శించారు. ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సీఎంఆర్ కళాశాల విద్యార్థులు అనాధ చిన్నారులతో ఉదయం నుండి సాయంత్రంవరకు గడిపారు. వారి తరపున పిల్లలకు భోజనంతో పాటు నూతన వస్త్రాలు, తిను బండారాలు, సబ్బులు తదితర వస్తువులు బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా అనాధ ఆశ్రమానికి విద్యుత్ దీపాలను నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నాగార్జున, ఎన్. తరుణ్, రాకేష్, అనిల్ కుమార్, వి. అరుణ్, ఎం. రాఘవ, బి. సౌమ్య, బి. రాకేష్, సీహెచ్. నూతన ఉన్నారు.

## ఘనంగా బంగారమ్మ జాతర ఉత్సవాలు



జెడ్పీటీసీ మహేష్‌గుప్తను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

**శివ్వంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండలపరిధిలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోగల బంగారమ్మ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం విధంగానే బంగారమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ నిర్వాహకులు రెండు రోజులుగా అన్ని ఏర్పాట్లు కల్పించారు. జాతరలో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.కాగా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రముఖులను ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. జాతరలో భాగంగా అనేక మంది కుటుంబ సభ్యులు వన భోజనాలు చేయడం జరిగింది. ఉత్సవాల్లో స్థానిక జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, సర్పంచి అనూష అశోక్‌గౌడ్, ఎంపీటీసీ నువ్వుల దశరథ, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, సుహాసినిరెడ్డి, కె.సుదర్శన్‌గౌడ్, పులిమామిడి నవీన్‌గుప్త తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శివ్వంపేట పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## విద్యతోనే జ్ఞానం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మిరుదొడ్డి, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** విద్యద్వారా జ్ఞానం వస్తుందని విద్యాదానం మహదానం అని మాజీ సీఎం కెసిఆర్ గురువు మృతంజయ శర్మ అన్నారు. మిరుదొడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 పదో తరగతి పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత అత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. సమ్మేళనం ప్రారంభానికి ముందు సరస్వతి, సావిత్రి బాయిపూలే చిత్రపటాలకు పూలమాలలువేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పిల్లలుగా మారిపోయారు. ఈ సందర్భంగా మృతంజయశర్మ మాట్లాడుతూ విద్య ద్వారా క్రమశిక్షణ, సంస్కారం పెరుగుతుందన్నారు. అత్మీయ సమ్మేళనాలు మన సంబంధాలు మరుగునపడుతున్నాయన్నారు. పీఈటీలు సత్యనారాయణరెడ్డి, పృథ్వీరాజ్‌లు మాట్లాడుతూ నాటి విద్యార్థులు నేటి పూర్వ విద్యార్థులు వివిధ రంగాలలో అభివృద్ధి చెందడం సంతోషంగా ఉందన్నారు. క్రీడాలతో అరోగ్యంతో పాటు క్రమశిక్షణ ఉపాధి వస్తుందన్నారు. డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఎం.డి.రుస్తుం తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, డిసెంబర్ 24,ప్రభాతవార్త:** మాసాయిపేట లక్ష్మవ్వ, ఎల్లారపు మహేష్ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న డాక్టర్ తారకశ్రీధర్(తూప్రాన్ రాధికా దయాగ్నోస్టిక్ సెంటర్) బాధిత కుటుంబాలకు రూ. 5వేల పంపగా యువకులు వారికి అందించారు. ఈ కార్యక్రమంలో నరేష్ గౌడ్, శ్రీమన్,ఎర్రి కుమార్‌వర్మ, కటికే ప్రభాకర్ పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన వనదుర్గ భవాని మాత క్షేత్రం



ఏడుపాయల్లో భక్తుల సందడి (ఇన్‌సెట్‌లో పూజలు అందుకుంటున్న వనదుర్గ భవాని మాత)

**పాపన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గ భవాని మాత క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు కుటుంబ సభ్యులతో పెద్ద సంఖ్యలో చేరుకుని మొక్కుబడిలో భాగంగా తల నీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అలాగే ఒడి బియ్యం, కుంకుమార్చన పూజలు అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, మురళీధర్ వేద మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఛైర్మన్ బాలగౌడ్ సాతెల్లి, ఈఓ మోహన్‌రెడ్డి, సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, రవివీర్ కుమార్, లక్ష్మీ నారాయణ, ప్రతాపరెడ్డి, తోట నరసింహులు, వరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్, యాదగిరి తదితరులు తగు సౌకర్యాలు కల్పించారు. ఆలయ పరిసరాల్లో ఎస్ఐ మహిపాల్‌రెడ్డి సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.



రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందిస్తున్న యూత్ సభ్యులు

## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం

### సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహదేవ్

**కొండపాక, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణ దానమని సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు అరెపల్లి మహదేవ్ అన్నారు. ఆదివారం దుద్దెడ ఉషోదయ యూత్ అసోషియెషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన తలసిమియా సికిల్ సెల్ సొసైటీ సహకరంతో దుద్దెడ ఉన్నత పాఠశాలలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాన శిభిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసి మాట్లాడారు. తలసీమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నపిల్లల కోసం రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. యువత వీరిని అదర్శంగా తీసుకోవాలని సూచించారు. 50 మంది రక్తదానం చేయగా వారికి యూత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చిలుముల రవి, తాడూరి చక్రవర్తి సిర్టిఫికెట్లను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, అనంతుల నరేందర్, అఖిల్ యాదవ్, సిద్దిపేట కఫిల్ చిట్‌ఫండ్ బ్రాంచ్ మేనేజర్ వెంకట్‌రెడ్డి, పోతుగంటి నాగరాజు, చిట్యాల నర్సింలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆవంచలో వ్యవసాయ విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన



విద్యార్థుల క్షేత్రప్రదర్శనలో పాల్గొన్న సర్పంచ్, ఎంపిటీసీ తదితరులు

**నర్సాపూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తునికి కెవికే సైంటిస్ట్‌లు, హైద్రాబాద్ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటి విద్యార్థులు రూరల్ అగ్రికల్చర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ప్రొగ్రామ్‌లో భాగంగా ఆవంచ గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకొని పిఆర్ఎ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఒక మ్యాపు ద్వార రైతులకు వనరులు సమస్యల పరిష్కారానికి అవగాహన కల్పించారు. గ్రామం చిత్రపటం గీసి వనరులు, వసతులు సమస్యలు వంటి ప్రత్యక్షంగా చూపించి అర్థమయ్యే రీతిలో రైతులకు అవగాహన కల్పించడం అభినందనీయమని సర్పంచ్ కరుణాకర్ అన్నారు. విద్యార్థులు గ్రామానికి వచ్చి రైతులకు పంటలపై ఇతర సమస్యలపై అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికే శాస్రతవేత్తలు,ర్పంచ్ కరుణాకర్, ఎంపిటీసీ శోభ విజయకుమార్, కార్యదర్శి మల్లేషం , గ్రామ రైతులు మధుసూదన్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**పెద్దేముల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** బాధిత కుటుంబానికి పెద్దేముల్ ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి ఆర్థిక సహ యం అందజేశారు.పెద్దేముల్ గ్రామానికి చెందిన తలారి సం తోష మ్మ మృతి చెందడంతో బాధిత కుటుంబానికి ద్యావరి విష్ణు వర్ధన్‌రెడ్డి యు వసేన సభ్యుల ద్వారా రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ద్యావరి విష్ణు అన్న యువసేన సభ్యులు పరి యాద రవికిరణ్, మేకల రాములు, అనిల్ తదిత రులు మాట్లాడుతూ మా నవసేవే మాధవ సేవ అనే పదానికి ద్యా వరి విష్ణు నిర్వచనం అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ప్రజలే ప్రచార కార్యకర్తలు కావాలి: ఎంపీపీ

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 24, ప్రభాత వార్త:**

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్యసాధనలో ప్రజలే ప్రచార కార్యకర్తలు కావాలని ఎంపీపీ రాష్ట్ర బీజేపీ నాయకుడు వై. సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని కాచవాని సింగారం, చౌదరి గూడ గ్రామాల్లో ఆదివారం వికసిత్ భారత్ సంకల్ప సభలు జరిగాయి. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా ఎంపీపీ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షే మ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, పోషణ్ అభి యాన్, ఉజ్వల, పీఎం ఆవాస్ యోజన పథకాల స్టాళ్లను సందర్శించారు. వివక్షతకు తావులేకుండా సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ నినాదంతో 2047లోపు భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని కృషి చేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకానికి వందమంది దరఖాస్తుదారులు ఉంటే వందమందికి పథకం వర్తింప జేయడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కర్రె జంగమ్మ, ఎంపిటీసీ బాస్కర్ రెడ్డి, కె. శోభారాణి, ఉప సర్పంచ్ చెట్టుపల్లి గీత, నాయకులు సుధాకర్, శేఖర్ రెడ్డి, ఎంపీవో నందకిషోర్, వ్యవసాయ అధికారి బాసీత్, బీజేపీ నాయకులు బస్వరాజు గౌడ్, ప్రభంజన్ గౌడ్, రాములు, దామోదర్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కవి అక్కి నరసింహాగౌడ్‌కు ఘనసన్మానం

**కొత్తూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :**

కరీంనగర్‌లో ఉదసీహితీ గోదావరి సాహిత్య సంస్థచే జరుపబడిన నేటి కవితా ఆత్మీయ సమ్మేళన ంలో కవి అక్కి నర్సింలుగౌడ్‌కు ఘనసన్మానం కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు కవి నరసింహగౌడ్ ఆదివారం కరీంనగర్‌లో ఉదసాహితీ గోదావరి సాహిత్య వారు నిర్వహించిన కవి సమ్మేళనంలో కవి అక్కి నరసింహగౌడ్‌కు కవితా విభూషణ అవార్డు సంస్థ అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య చేతుల మీదుగా అందుకున్నారు. వీరికి సంస్థ అధ్యక్షులు దాస్యం లక్ష్మయ్య తదితర కవులచే ఘనంగా సన్మానించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ.... ఇలాంటి మహోత్తమైన కవి సమ్మేళనంలో తనకంటూ ఒక ప్రత్యేకత గౌరవ ం ఇచ్చి నాకు గుర్తింపు ఇచ్చినందుకు సంస్థ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అసైన్డ్ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం

### పోలీసులను ఆశ్రయించిన రైతు

**నర్సాపూర్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని సర్వే నెంబర్ 731లోని అసైన్డ్ భూమిని కొందరు బలవంతంగా బెదిరించి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఓ రైతు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణానికి చెందిన రైతు శ్రీశైలంయాదవ్‌కు చెందిన సర్వే నెంబర్ 731లో 1992 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం 12 గుంటల భూమిని పట్టా ఇచ్చింది. ఆ భూమిని కొందరు బెదిరింపులకు గురిచేసి తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని రైతు శ్రీశైలం యాదవ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాధుచేశాడు. ఎస్ఐ శివకుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేసి భూమికి సంబంధించిన ఆంశం అయినందున రెవెన్యు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సర్వే చేయించినట్లయితే వాస్తవం తెలుస్తుందని, అప్పుడు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

### క్రీస్తు జీవితం ప్రేమకు ప్రతిరూపం: అంతర్జాతీయ చిత్రకారుడు



ఏసుక్రీస్తు చిత్రాన్ని అవిష్కరించిన దృశ్యం

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో ఏసుక్రీస్తు చిత్రాలను అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం అదివారం అవిష ్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండు గలు సమాజాలను కళావం తం చేస్తాయని..సంస్క ృతి అస్థిత్వాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. క్రిస్మస్ పండుగ ప్రపంచ నలుమూలల ప్రేమానురాగాలను ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. అన్ని పండుగలు భారత జాతిని ఏకం చేస్తాయని ఒకరి బాధ లను మన బాధలుగా భావించి వారికి సహాయ సహకారాలు అందించాలని ఏసు క్రీస్తు బోధనల సారమని సర్వేజనా: సుఖినోబవంతు మన సంస్కృతి మూల సూత్రం అన్నారు. క్రిస్మస్ అందరికీ సహజీవనం,శాంతి భద్రతలు,మానవజాతికి ఐక్యత అనందాలను పంచాలని మానవతా చిత్రకారులు రుస్తుం అకాంక్షించారు. కార్యక్రమంలో అర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీంరుస్తుం, గ్రైట్ అసిస్టెంట్ ప్రొ॥ రూబీనారుస్తుం, రహీం, మహ్మద్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

**శంకర్‌పల్లి, డిసెంబర్ 23 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరా లు ఇలా ఉన్నాయి. వివరాల్లోకి వెళితే ఏడిఎఫ్‌లో పని చేస్తున్న బుల్కాపురం గ్రామానికి చెందిన ఎర్రోళ్ల మల్లయ్య (56) శనివారం నాడు వైకుంఠ ఏకాదశి కావడంతో చేవెళ్ల వెంకటేశ్వరస్వామి ఆలయా నికి తన ద్విచక్రవాహనంపై వెళ్లి తిరిగి శంకర్‌పల్లికి వస్తుండగా మధ్యాహ్నం మూడు గంటల సమయంలో మహీంద్రా ఎక్స్‌యువి వాహనం అతివేగంగా నిర్లక్ష్యంగా నడుపుతూ ఢీకొట్టింది. దీంతో మల్ల య్యకు గాయాలు అయ్యాయి. మల్లయ్యను ఢీకొట్టిన తర్వాత ముం దుకు వెళుతున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఆ తర్వాత ఫోర్డ్ ఫియస్టా కారును ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరికి కూడా గాయాలు కావడంతో వెంటనే చికిత్స నిమిత్తం అందరిని ఆసుపత్రికి తరలించారు. ఎర్రోళ్ల మల్లయ్య కొడుకు సుధాకర్ నుంచి ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకర్‌పల్లి పోలీసు లు తెలిపారు.

## గురుస్వామి త్వరగా కోలుకోవాలి

**నందిగామ డిసెంబరు24, ప్రభాతవార్త :** ప్రతినిత్యం అయ్యప్ప సేవలో ఆధ్యాత్మికతను పెంపొందించి ,భగవం తునికి భక్తునికి అనుసం ధాన కర్తగా వ్యవహరిస్తూ,అయ్యప్ప దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న సతీష్ నాయర్ గురుస్వామి భగవంతుని ఆశీస్సు లతో త్వరగా కోలుకోవాలని షాద్‌న గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శం కర్ ఆకాంక్షించారు.గత కొన్నేళ్లుగా తీవ్ర అస్వస్థత గురై హైదరాబాద్ లో ఆసుపత్రిలో చికిత్స పొంద ుతున్న ఆయనను ఎమ్మెల్యే ఆసు పత్రికి వెళ్లి సతీష్ నాయర్‌ను పరా మర్శించారు.ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్న అక్కడి వైద్యులను గురుస్వామి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశా రు. సతీష్ నాయర్ గురు స్వామి ఆరోగ్య విషయంలో అభిమా ను లు,అయ్యప్ప స్వాములు, భక్తులు ఆందోళన పడాల్సి న అవసరం లేదని, అక్కడ వైద్యులు భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట నందిగామ ఎంపిటిసి-3 దేపల్లె కుమార స్వామి గౌడ్,పలువురు ఉన్నారు.

## అమ్మోరు తల్లి అందరిని చల్లంగా చూడాలి

### పోచమ్మ తల్లి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నందిగామ, డిసెంబరు 24, ప్రభాతవార్త :** నందిగామ మండలం బండోనిగూడ కాంగ్రెస్ నేత పసుల బుచ్చయ్య ఆదివారం నిర్వహించిన పోచమ్మ తల్లి పూజ కార్యక్రమాల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మో రు తల్లికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అమ్మోరు తల్లి కరుణ, కృపా కటాక్షంతో ప్రజలకు మేలు జరగాలని కోరుకున్నారు. అంతకు ముందు ఉన్నత విద్యాభ్యాసం కోసం అమెరికా వెళుతున్న కాంగ్రెస్ నేత పసుల బుచ్చ య్య కుమారుడు హరికాంత్‌కు ఎమ్మెల్యే బెస్ట్ ఆఫ్ లక్ చెప్పి దీవించి పంపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లే కుమారస్వామి గౌడ్,చంద్రపాల్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేప ల్లే శంకరయ్యగౌడ్, శ్రీకాంత్, పాండు, చిర్రా నర్సింలు, అంజన్‌కుమార్‌గౌడ్, రాజశేఖర్, బండ శ్రీశైలం, చిర్ర నర్సింలు, చాకలి నరసింహులు, మాణిక్యం, పిట్టల రాములు,బొమ్మగల లింగం,రాము,ఏకుల అంజ య్య, ఏపూరి ఆనందం,వెంకటాచారి,తడకల జంగయ్య,కుందారం వెంకటరెడ్డి,కాంగ్రెస్ నాయకులు అభిమానులు,కార్యకర్తలు, తదితరు లు పాల్గొన్నారు.

## విదేశాల్లో విద్యాభ్యాసం అందరికి ఆదర్శం కావాలి

### హరికాంత్‌ను దీవించిన ట్రబుల్ షూటర్స్

**నందిగామ డిసెంబరు 24, ప్రభాతవార్త :**

బాగా చదవాలి... ఉన్నతు డిగా ఎదగాలి..విదేశాల్లో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని,కన్నవారికి ,పుట్టి పెరిగిన ఊరుకు మంచిపేరు తేవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మె ల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,ఉమ్మడి మండలాల మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు సూచించారు.ఆదివారం నందిగామ మండలం బండోనిగూడ కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య కుమారుడు హరికాంత్ అమెరికా వెళ్తున్న శుభసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక విందుకు వారు హాజరై హరికాంత్‌ను దీవించారు.ఈ సందర్భంగా వారు హరికాంత్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పి శుభాకాంక్షలు తెలిపారు.మీ విదేశీయాత్రలో మీ విద్యాభ్యాసం అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేసుకుని ఉన్నతుడిగా ఎదిగి,స్వదేశానికి క్షేమంగా తిరిగి రావా లని వారు కోరుకున్నారు పసుల లలిత,పసుల శ్రీకాంత్,పలువురు రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



చర్చిలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## ఏసుక్రీస్తు దీవెనలతో ఐదేళ్లు పాటు సిఎం రేవంత్‌రెడ్డి

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు

**సిద్దిపేట రూరల్, డిసెంబర్ 24, ప్రభాతవార్త :** ఏసుక్రీస్తు దీవెనలతో 5 ఏళ్లపాటు సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ప్రజలకు మంచి పాలన అందిస్తారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట పట్టణంలోని చర్చిలో అదివారం ప్రీ క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్‌తో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లపాటు సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడవడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండేలా పని చేస్తారని పేర్కొన్నారు. ఏసుప్రభు దీవెనలు ఎల్లప్పుడు సిఎం రేవంత్‌రెడ్డి పై ఉండాలని అకాంక్షిచారు. కార్యక్రమంలో డీసీసీ మైనార్టీ అధ్యక్షులు మజార్ మాలిక్, సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యాదరి మధు, సిద్దిపేట పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ఎస్‌యుఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాశద్,నజ్జు అయుబ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

## 26న అయ్యప్ప దేవాలయంలో మహాపూజలు

**హుస్నాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో ఈనెల 26న దివ్యపదునాంనెట్టాంబడి మహాపూజల కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు అయ్యప్పగురుస్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి ఆకుల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం 12.30 నిమిషాలకు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

### గొంగ్లూర్‌లో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



గొంగ్లూర్‌లో అయ్యప్పపడి పూజలో పాల్గొన్న అయ్యప్ప దీక్షాపరులు

**పుల్కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొంగ్లూర్ గ్రామంలో ఆదివారం అయ్యప్పస్వామి నామస్మరణతో పునీతమయింది. గ్రామంలో అయ్యప్ప దీక్షాపరులు అయ్యప్ప పడిపూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో వైభవంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అయ్యప్ప స్వామిని పల్లకిలో ప్రతిష్టించుకుని అయ్యప్పను స్మరిస్తూ గ్రామంలోని పురవీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. పడి పూజా కార్యక్రమాలకు గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి అయ్యప్ప దీక్షపారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ పడపూజను వైభవంగా జరుపుకున్నారు. పడిపూజ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అయ్యప్ప దీక్షపరులకు భిక్ష, భక్తులకు ప్రసాద వితరణ పట్లోళ్ల సంగమేశ్వర్‌రెడ్డి దంపతుల సహకారంలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు మోహన్‌రెడ్డి, శ్రీశైలం, సుగుణాకర్, పరమేశ్వర్ గౌడ్, వెంకన్న, కమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న శివ్వంపేట జెడ్పీటీసీ మహేష్‌గుప్త

**శివ్వంపేట, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త గుర్రాల ప్రశాంత్ రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త అంత్యక్రియల్లో పాల్గొని 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని మహేష్‌గుప్త హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులుగౌడ్, పిల్లి శివకుమార్, పిల్లి మధు, వెంకటేష్, నాగరాజు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి నగదు బియ్యం అందజేత

**కొండపాక, డిసెంబర్ 24, ప్రభాతవార్త :**

కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ పారిశుద్య కార్మికుడు నర్సింలు గతకొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి రూ॥ 10 వేలు, 50కిలోల బియ్యం అందించారు. అదే విధంగా మాజీ సర్పంచ్ కాచం నవీన్ కుమార్ 50 కిలోల బియ్యం, ప్యాక్స్ వైస్‌చైర్మన్ పిస్కు అమరేందర్ 50 కిలోల బియ్యం, మాజీ ఎంపిటీసి తూం మహేందర్ 50 కిలోల బియ్యం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుడు నర్సింలు నిరుపేద కుటుంబానికి చెందినవాడని అందరితో కలిసి మెలిసి మెలిగే వాడన్నారు. చేసే పనిపట్ల నిబద్దత కలిగిన వ్యక్తి అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**పాపన్నపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:** మృతి చెందిన దూదేకుల ముస్తఫా, మామిల్ల దుర్గయ్యల కుటుంబాలకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఆర్థిక సహాయం అందచేశారు. మృతి చెందిన ఇరువురు కుటుంబాలకు చెరో 5 వేల రూపాయల చొప్పున 10 వేల రూపాయలను కాంగ్రెస్ నాయకుల ద్వారా కుటుంబాల సభ్యులకు ఎమ్మెల్యే అందేలా చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందచేస్తున్న కాంగ్రెస్ నేతలు

